Government Degree College
Affiliated to Andhra University
(Upgraded to Model Degree College under RUSA 2.0)
Paderu,Alluri Sitharama Raju -District,AP.
Est:1985 NAAC " C "Grade phone no: 08935 250013
Email.ID :paderu.jkc@gmail.com.

# COLLEGENEWSLETTER



**Dr. V. Chittabbai, M.com, PhD**
**Principal**

MONTH: December

YEAR : 2025

**Vision:**
"To impart Quality and Value based education for better employment and better citizenship."

**Mission:**

- To strive for academic excellence through coordinated and consistent efforts.
- To empower students with employable skills along with academic learning.
- To make students more confident and self-reliant through all round development of personality through co curricular activities.
- To produce students with commitment, integrity coupled with entrepreneurial skills required for sustainable livelihood.



**Govt.Degree College Paderu Over all view**

## College News Letter:Month of December-2025:Government Degree College PADERU

## CONTENTTABLE


| S.No | Name of the Program | Conducted by The Department | PageNo. |
|---|---|---|---|
| 1. | WORLD AIDS DAY | **NSS UNIT &Red Cross Society** | 3 |
| 2. | World Computer Literacy Day | Department of computer science | 3 |
| 3. | NSS SPECIAL CAMP AT LAGISAPALLE | **NSS UNIT** | |
| 4. | 3D PRINTING PRINTING DESIGNING PROGRAMME | Principal sir , Teaching staff ,Girl students | 4 |
| 5. | Potti Sriramulu death Anniversary | Dept.of | 5 |
| 6. | Certificate Course on Web Designing and Maintenance | Principal sir , Teaching staff ,Girl students | 6 |
| 7. | NSS Special camp at Chinthallaveedi , Paderu | NSS UNIT , Dept.of Political science &students | 6 |
| 8. | National Mathematics Day | **Dept. of mathematics** | 7 |
| 9. | Workshop On Online For Competative Exams | Dr.P.Janaki Ram sir , lec.in Botany | 8 |
| 10 | Work shop on Soft skills. | Sri . G. Bhaskar Rao , lec.in English | 8 |
| 11. | **National consumer day** | **Dept.of commerce** | 9 |
| | | | |
| | | | |



**Editorial Board Newsletter Committee**

**Coordinator : P.KoteswaraRao ,lecturer**
**Member : K.Nirmala**
**Member : T.Sumitra**
**Member : P.Chandra Shekar, Lecturer in**

# WORLD AIDS DAy

World AIDS Day is observed in our college on December 1st, focused on the theme "Overcoming disruption, transforming the AIDS response," emphasizing resilient, community-led HIV services to combat challenges from pandemics and conflicts, and driving progress towards ending AIDS by 2030 .organized awareness campaigns, poster contests, and debates .the best performed students were awarded prizes.







**హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ..**

పాడేరు,డిసెంబర్1,(ప్రభాతవార్త):

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు కలిసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేసి, హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహనపై ప్రజల్లో సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సర థీమ్ ఆధారంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.వి. చిట్టబ్బాయి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పెయింటింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, రంగోలి, డిబేట్ పోటీల్లో మొదటి, రెండో, మూడవ బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి డా. వి. రమేష్ బాబు మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ అంటే సేవ మరియు సామాజిక బాధ్యత. ఈరోజు నిర్వహించిన ర్యాలీ, హ్యూమన్ చెయిన్ ద్వారా మన విద్యార్థులు హెచ్ ఐ వి ఎయిడ్స్ అవగాహన ప్రచారంలో తమ నిబద్ధతను చూపించారని కొనియాడారు. మరో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా.పి. జనకి రావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అవగాహన, ముందస్తు జాగ్రత్తలు కీలకమన్నారు. మరో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి జి. గౌరి శంకర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాప్తిని నిరోధించటానికి విద్యార్థులంతా కృషి చెయ్యాలని చెప్పారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# World Computer Literacy Day





World Computer Literacy Day is celebrated on **December 2, 2025**, by the department of Computer science to promote digital education, bridge the digital divide, and increase access to computer skills for everyone, especially women and children, emphasizing echnology's role in global growth and empowerment

## NSS SPECIAL CAMP AT LAGISAPALLE





లగిసపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం




## 3D PRINTING PRINTING DESIGNING PROGRAMME

3D Printing designing programme certificate course programme is conducted to the girl students under PM Usha GIEI Scheme






Principal sir ,vice Principal sir ,Physical director and all the teaching staff congratulated G.Ashok and M.Ramana for Winning gold medal in wrestling ,state level competition conducted in chittor .



## కుస్తీ పోటీల్లో సత్తాచాటిన గిరిజన విద్యార్థులు

**పాడేరు రూరల్:** ఇటీవల చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో సీనియర్ విభాగంలో పాడేరు డిగ్రీ కళాశాల విద్యార్థులు జి.అశోక్, ఎం.రమణ, సుజాత స్వర్ణ పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్ నాయుడు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వారు అభినందించారు. భవిష్యత్తులో మరెన్న పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి, ఈ ప్రాంతానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**కొయ్యూరు:** ఇటీవల చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థి టి.భూషణం కాంస్య పతకం సాధించినట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపాల్ అచ్చన్న తెలిపారు. అండర్-23 విభాగం పోటీల్లో కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న భూషణం పాల్గొని కాంస్య పతకం సాధించాడు. ఈ మేరకు విద్యార్థి భూషణంను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు. కోచ్ అంబటి నూకరాజును ప్రశంసించారు.

**సాధించిన మెడల్స్, షీల్డ్‌తో క్రీడాకారులు**



## కరాటే, కుస్తీ పోటీల్లో సత్తా చాటిన డిగ్రీ విద్యార్థులు

కరాటే, కుస్తీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన డిగ్రీకళాశాల విద్యార్థులు

పాడేరురూరల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో జరిగిన 30వ జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కెమిస్ట్రీ ప్రథమ సంవత్సర చదువుతున్న వి.చరణ్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో చరణ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము చిట్టిబ్బాయి, వైస్‌ప్రిన్సిపాల్ టీఎస్.రసూల్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు తదితరులు అభినందించారు.అమేచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఏపీ స్టేట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ పోటీలు చిత్తూరులో జరిగాయి. ఈ పోటీల్లో స్థానిక డిగ్రీ కళాశాలకు చెందిన జి.అశోక్, ఎం. రమణ, సుజాత గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి తెలిపారు. ఈ విద్యార్థులను అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## Potti Sriramulu death Anniversary

Potti Sriramulu death anniversary is conducted by the department of History.quiz Competition and elocution conduted to the students and prizes were awarded to the best performed students.






# Certificate Course on Web Designing and Maintenance

Five days Workshop conducted to the girl students under PM Usha , GIEI Scheme







# NSS Special camp at Chinthallaveedi , Paderu.

## చింతలవీధి పంచాయతీ నందు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

చింతలవీధి, 18డిసెంబర్ 2025((ఉత్తరప్రభ)

ఎన్ ఎస్ ఎస్ యూనిట్ –3 ఆధ్వర్యంలో అక్షరాస్య తా ప్రాధాన్యత, విద్యుత్ ఉపయోగం, మంచినీటి లభ్యతా వినియోగించు విధానాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి. రమేష్ బాబు పాల్గొని




మాట్లాడు తూ చింతలవీధి గ్రామ ప్రజలు అందరూ అక్షరాశ్యత పై అవగాహన కలిగి వుండాలని, విద్యుత్ విని యోగంలో జాగ్రత్త గా వాడుకోవాలని, మంచినీటి ని తేరు పట్టుకోవాలని, వేడిచేసుకొని తాగాలని చూచించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయని శ్రీమతి సుమిత్ర పాసల్గొన్నారు. యాభైమంది విద్యార్థులు పాల్గొన్నారు.




**పాడేరు: ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలి**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టిబ్బాయి కోరారు. ప్లాస్టిక్ వల్ల గాలి, నీరు, నేల కాలుష్యం అవుతున్నాయని, ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. శుక్రవారం చింతలవీధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.రమేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సచివాలయంలో స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

## PM USHA, GIEI ,Certificate course Training programme conducted in GDC Araku(w)



సంపుటి : 1 సంచిక : 100 విశాఖపట్నం 20-12-2025 శనివారం ఎడిటర్ : శివ దలాయి పేజీలు : 8 వెల : రూ.2/-

VOLUME NO.1 ISSUE NO. 100 VISAKHAPATNAM 20.12.2025 SATURDAY EDITOR : SIVA DALAI PAGES. 8 RATE. RS.2.00.

**కంప్యూటర్ పరిజ్ఞాన శిక్షణలో ఉపాధి నైపుణ్యాలపై అవగాహన**

విశాఖపట్నం, ఓ.ఎస్.జి.న్యూస్:

ఈరోజు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యుడు పట్నాని చలపతి రావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉష పథకం కింద నిర్వహిస్తున్న కంప్యూటర్ పరిజ్ఞాన శిక్షణ ఐదు రోజుల కార్యాగారంలో రెండవ రోజు కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు వి. చిట్టిబ్బాయి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధ్రువపత్ర కోర్సులు, మహిళలకు కుట్టుపనికి సంబంధించిన కోర్సులు, మార్కెట్‌కు అనుసంధానమైన నైపుణ్య కోర్సులు ద్వారా విద్యార్థినుల ఉపాధి సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

నైపుణ్యాలతో మహిళలకు సాధికారత కల్పిస్తే శ్రామిక రంగంలో వారి భాగస్వామ్యం పెరుగుతుందని, అది దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యార్థులకు వివరించారు.


ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## NATIONAL MATHEMATICS DAY

National mathematics day celebrated by the department of Mathematics.Quiz and Elocution conducted to the students . the best performed students were awarded prizes.





**భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

పాడేరు,22డిసెంబర్ 2025((ఉత్తరప్రభ)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో మరియు అకాడమిక్ భావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టిబ్బాయి ప్రారంభించి, శ్రీనివాస రామానుజన్ గణిత రంగానికి చేసిన విశేష సేవలను ప్రస్తావిస్తూ, ఉన్నత విద్య, పరిశోధన మరియు దైనందిన జీవితంలో గణితశాస్త్ర ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గణితశాస్త్ర విభాగాధిపతి డా. డి. గణేష్ మాట్లాడుతూ, రామానుజన్ జీవితం, ఆయన చేసిన అద్భుత గణిత ఆవిష్కరణలను వివరించి, విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఐక్యుఏసీ సమన్వయకర్త కోటేశ్వరరావు నాణ్యమైన విద్యలో గణితశాస్త్ర పాత్రను వివరించి, పోటీ పరీక్షలు మరియు ఆధునిక శాస్త్రీయ అభివృద్ధుల్లో గణిత ప్రాముఖ్యతను తెలియజేశారు. గణితశాస్త్ర అధ్యాపకురాలు ప్రసన్న కుమారి గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు గణితంపై ఆసక్తి మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన మరియు స్పీడ్ మ్యాథ్స్ పోటీలు నిర్వహించబడగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. గణిత దినోత్సవ వేడుకలు విద్యార్థులకు ప్రేరణనిస్తూ, శ్రీనివాస రామానుజన్ వారసత్వాన్ని మరింత బలపరిచాయి.

## WORKSHOP ON ONLINE FOR COMPETATIVE EXAMS

Workshop on online for competitive exams is conducted for the girl students under PM USHA GIEI Scheme . Resource person Dr.P.Janaki Ram ,lecturer in Botany GDC Paderu ,shared detailed information on online for competitive skills







## WORHSHOP ON SO FT S KILLS

Workshop on soft skills is conducted to the girl students under PM Usha GIEI Scheme. Resource person Sri.G.Bhaskar Rao garu , lecturer in English , GDC Paderu , gave a detailed presentation on Soft Skills which is very useful for the students to develop interpersonal abilities like communication, teamwork, Leadership ,and problem-solving that determine how you work and interact with others.



## National Consumer Day

National consumer day is celebrated by the department of Commerce .Essay writing ,poster Presentation and elocution conducted to the students . the performed students were awarded prizes.

















### ఘనంగా వినియోగదారుల దినోత్సవం

పాడేరురూరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్.టీఎస్ రసూల్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల హక్కుల చట్టం 24 డిసెంబరు 1986లో రాష్ట్రపతిచే ఆమోదించినట్టు తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్ట ప్రకారం వినియోగదారునికి భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంచుకొనే, చెప్పే హక్కు, ఫిర్యాదు, పరిష్కార హక్కులను వివరించారు. అనంతరం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, అధ్యాపకులు జి.భాస్కరరావు, వి.శంకరరావు, జీవనజ్యోతి, హిమబిందు, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ వినియోగదారుల లోగో వద్ద విద్యార్థులు, డీఈవో, అధ్యాపకులు

విజేత విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఐటీడీఏ పీవో శ్రీపూజ

#### ఐటీడీఏ ఆధ్వర్యంలో....

వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై సమాజంలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఐటీడీఏ చేపట్టిన కార్యక్రమంలో డీఈవో డాక్టర్.కె.రామకృష్ణారావు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీని చేపట్టారు. అనంతరం ఐటీడీఏలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ వినియోగదారుల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. చట్టాలను విద్యార్థులు తెలుసుకోవడం భవిష్యత్తుకు ఉపయోగకరమన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆమె నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.